

పెరుగుతున్న చలి..
వణుకుతున్న ప్రజలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రోజురోజుకూ ఉష్ణోగ్రత పడిపోతోంది. చలి పులి గ్రామాలను వణికిస్తోంది. ఉదయం తొమ్మిది వరకూ సూర్య కిరణాలు రాక విపరీతమైన మంచు కురుస్తోంది. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకూ వాతావరణంలో తీవ్ర మార్పులు కనిపించాయి. గ్రామీణ ప్రాంతాల్లో చలి ప్రభావం ఎక్కువగా ఉంటోంది. వృద్ధులు, పిల్లలు చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రత అధికంగా ఉండటంతో ఆరోగ్య పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చలి మంటలు ఏర్పాటు చేసుకొని చలి కాచుకుంటున్నారు.

చిత్తూరులో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

శాంతిపురంలో అంగన్వాడీల నిరసన

వెలుగెత్తి.. నినదించి

- 13వ రోజు ఒంటి కాలిపై నిరసన తెలిపిన అంగన్వాడీలు
- ఆదివారం రాత్రి చిత్తూరులో కొవ్వొత్తులతో ప్రదర్శన
- మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: తమ ప్రధాన సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారానికి 13రోజుకు చేరుకుంది. ప్రతి రోజూ వినూత్నంగా నిరసన కార్యక్రమాన్ని తెలియజేస్తున్నారు. ఆదివారం వికోట, పుంగనూరు, శాంతిపురం, చిత్తూరు కేంద్రాల్లో ఒంటికాలిపై నిలబడి ప్రభుత్వం నిరసన వ్యక్తం చేశారు.

చిత్తూరులో కొవ్వొత్తులతో ప్రదర్శన..

న్యాయమైన తప డిమాండ్‌లను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పందించకపోవడంపై ఆదివారం సాయంత్రం స్థానిక గాంధీ విగ్రహం ఎదుట అంగన్వాడీలు కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. యూనియన్ నాయకులు సృజని, బుజ్జి, ప్రేమ, ప్రభావతి మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. సానుకూలంగా స్పందించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. జీతాల పెంపు గ్రాచుటీ అమలు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు జ్యోతి అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ..

ప్రజాశక్తి-పుంగనూరు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చలేదంటూ అంగన్వాడీలు ఆందోళన చేపట్టారు. 13రోజుల నుంచి జరుగుతున్న సమ్మెలో భాగంగా ఆదివారం ఒంటి కాలిపై నిలబడి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిమాండ్‌లు, హామీలు పరిష్కరించాలన్నారు.

ఒంటి కాలిపై నిలబడి..

ప్రజాశక్తి-వికోట: హామీలు నెరవేర్చలేదంటూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం 13వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలో ఒంటికాళ్లపై నిలబడి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి శ్యామల అధ్యక్షులు జీవిత, సిఐటియు మండల కార్యదర్శి అనిత, నాయకులు జ్యోతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

వికోటలో ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

పుంగనూరులో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

సంకల్పం ముందు
వైకల్యం ఓడింది.!

- ఇంటర్నేషనల్ స్థాయిలో క్రీడా ప్రతిభ
- వీల్ చైర్ టోర్నీల్లో వీరవిజేత
- సెంచురీలతో చెలరేగి అంతర్రాష్ట్ర పోటీల్లో గుర్తింపు
- నేడే ఇంటర్నేషనల్ టీ20 మ్యాచ్
- జట్టులో కీలక ఆటగాడిగా గణేష్

చిన్నప్పటి నుంచి అతడికి క్రికెట్ అంటే మక్కువ. క్రీడా పోటీల్లో అంగవైకల్యం కారణంగా పాఠశాలలో తోటి విద్యార్థులు దరికి చేరనివ్వలేదు. ఎలాగైనా క్రికెట్ ఆడాలని తపనతో అనేక ప్రయత్నాలు చేశాడు. అతడి పట్టుదలకు అనువుగా కడప ట్రిపుల్ ఐటీలో వీల్‌చైర్ క్రికెట్ ప్రాక్టీస్‌కు అవకాశం దక్కింది. దీంతో అక్కడ సాధన చేసి ఉత్తమ ఆట తీరును ప్రదర్శిస్తూ గుర్తింపు పొందాడు. దరికి చేరనివ్వని గల్లీ క్రికెట్ ఆటగాళ్లకు తన ధృడ సంకల్పంతో సమాధానం చెబుతున్నాడు. దశల వారీగా జిల్లా స్థాయి నుంచి ఇంటర్నేషనల్ పోటీలకు ఎంపికై నేడు నేపాల్ జట్టుతో తలపడనున్న భారత జట్టు కీలక ఆటగాడి గణేష్ ప్రస్తానం ఇది..

- ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం

రైతు కుటుంబం నుంచి..

గణేష్‌ది చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు గ్రామ పంచాయతీ 50 బసివిరెడ్డిపల్లి. అమర(తల్లి), సుబ్రమణ్యం(తండ్రి) దంపతులకు నలుగురు సంతానం. గణేష్ మూడవ కుమారుడు. పుట్టుకతోనే అంగవైకల్యంతో జన్మించాడు. వ్యవసాయమే వీరి జీవనాధారం. అమ్మనాన్న కష్టంతోనే అటు చదువులోనూ.. క్రికెట్‌లోనూ ఉన్నతంగా రాణిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు గణేష్.

పట్టుదలతో ఇంజనీరింగ్ పూర్తి..

ప్రాథమిక విద్యను ఎస్ఆర్‌పురం మండలం 49కొత్తపల్లి మిట్టలో పూర్తి చేశాడు. ఆ తరువాత ఆరవ తరగతి నుంచి ఎన్ఐటీ వరకు మెరిట్‌లో పాసై ఉచితంగానే ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని తమిళనాడు రాష్ట్రం ఎన్ఐటీ తిరుచ్చిలో బీటెక్ పూర్తి చేశాడు. బీటెక్ చదువుతూ క్రికెట్, బ్యాడ్మింటన్, డాన్స్‌లో ప్రతిభ కనబరిచాడు. కడప ట్రిపుల్ ఐటీలో క్రికెట్ ప్రాక్టీస్ చేసి ప్రస్తాన్ని ప్రారంభించాడు.

సెంచురీలతో చెలరేగుతూ..

వీల్ ఛైర్ క్రికెట్ టోర్నీలో గణేష్ కీలక బ్యాట్స్‌మెన్‌గా ఉత్తమ ఆట తీరును ప్రదర్శించి గుర్తింపు తెచ్చుకున్నారు. బ్యాట్‌తో చెలరేగూతూ సెంచరీలు బాధుతున్నాడు. ఇటీవల జరిగిన తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్‌లో అత్యుత్తమ ఆట తీరును ప్రదర్శించాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన తెలంగాణ జట్టు 20ఓవర్లలో 8 వికెట్‌ల నష్టానికి 178 పరుగులు చేసింది. 179పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆంధ్రా జట్టులో గణేష్ 118 పరుగులు చేసి జట్టు విజయానికి తోడ్పాటు అందించారు. మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన గణేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాచ్ అవార్డులను ఎంపీ భరత్ చేతుల మీదుగా అందుకున్నారు.

స్నేహితుల తోడ్పాటు మరవలేనిది..

"స్నేహం ముందు వైకల్యం అడ్డుకాలేదు. నా సంకల్పానికి స్నేహితుల తోడ్పాటే నున్ను అడుగడుగునా గెలిపిస్తోంది. ప్రతిభ గుర్తించి నాకు ప్రోత్సహిస్తూ మనోధైర్యాన్ని నింపుతున్నారు. చిన్ననాటి నుంచి క్రికెట్ ఆడాలని నేను కన్న కలలు నేరవేరడానికి మిత్రుల తోడ్పాటూ ఉంది. కోరిన చోటికి తీసుకెళ్లి సాయం చేశారు. వెన్నంటే ఉండి అన్ని తామై నిలిచారు. మనోజ్, శేషు, పవన్, వాసు, వర్మ, గుణ, సాయి, పవన్‌కుమార్‌ల సాయం జీవితంలో మరిచిపోలేను." - గణేష్

ప్రస్తానం ఇలా..

- 2016 డిసెంబర్‌లో కడపజిల్లా ఇడుపులపాయలో జిల్లా స్థాయి బెస్ట్ ప్లేయర్‌గా సెలెక్ట్ అయ్యాడు.
- ఏపీ ఐఐఐటి కాలేజీలో 2017 జనవరిలో స్టేట్ సెలక్షన్లో ఎంపికయ్యాడు.
- 2017 మార్చి హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నేషనల్ స్టేట్‌వైజ్ సెలక్షన్లో ఏపీ టీంకు సెలెక్ట్ అయ్యారు.
- 2018 సెప్టెంబర్‌లో మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాలో స్టేట్స్‌కి ఎంపిక.
- 2019 మార్చి ఢిల్లీ రాష్ట్రంలోని ద్వారకా సిటీలో ఐపీఎల్‌కి రాజస్థాన్ రాజ్వాడ టీంలో ఎన్నుకున్నారు
- 2023 డిసెంబర్ 25 నుండి 28 వరకు ఉత్తరప్రదేశ్లోని ఆగ్రాలో ఇండియాకి నేపాల్‌కి జరగనున్న దివ్యాంగుల ఇంటర్నేషనల్ టి20 సీరియస్‌కి ఎంపికయ్యారు

నేడు నేపాల్‌తో జరిగే మ్యాచ్‌లో కీలక ఆటగాడిగా..

దివ్యాంగుల ఇంటర్నేషన్ టీ20 క్రికెట్ సిరీస్‌కు ఎంపికైన గణేష్ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఈ నెల 25 నుంచి 28వరకు నేపాల్ జట్టుతో ఇండియా జట్టు తలపడనుంది. ఇండియా జట్టు తరుపున గణేష్ కీలక ఆటగాడిగా వ్యవహరించనున్నారు.

గణేష్

భర్త మోసం చేశాడని భార్య నిరసన

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బాధితురాలు

ప్రజాశక్తి-పుంగనూరు: ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భర్త మోసం చేసి మరో యువతితో వివాహం చేసుకున్నాడని ఓ మహిళ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన తెలిపింది. బాధితురాలు విజయకుమారి మీడియాతో మాట్లాడుతూ.. మంగళం పంచాయతీ కంగానెల్లూరు గ్రామానికి చెందిన గిరిబాబు(పోలీస్ కానిస్టబుల్) తనను ప్రేమించి 2017లో వివాహం చేసుకున్నట్లు తెలిపింది. 2020లో కానిస్టబుల్ ఉద్యోగం పొంది, జల్సాలకు అలవాటుపడి అప్పులపాలైనట్లు వివరించింది. దీంతో తరచూ పుట్టింటి నుంచి కట్నం అడగ్గా రూ.4లక్షలు సమకూర్చిటనట్లు పేర్కొంది. కాగా ఇటీవల మరో యువతి ఫోన్ చేసి తన భర్తను వదిలేయాలని, ఆమె పెళ్లి చేసుకుంటున్నట్లు చెప్పిందన్నారు. దీంతో తన భర్త గిరిబాబును నిలదీయగా అవును పుట్టింటికి వెళ్లాలని అతను బెదిరించినట్లు ఆవేధన వ్యక్తం చేసింది. తీరా పెళ్లి చేసుకున్నట్లు ఫొటోలను పంపి అన్యాయం చేశాడని బాధితురాలు కన్నీటి పర్యంతమైంది. ఈ విషయంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తగిన న్యాయం చేయాలని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్నట్టు పేర్కొన్నారు.

రోజూ వ్యాయామం చేయాలి

తిరుపతి ఆటా వాక్ థాన్‌లో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం

వాక్ థాన్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతిఒక్కరు రోజూ గంట పాటు నడకను నిత్యవ్యాయామంగా అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం విద్యార్థులకు సూచించారు. అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో ఉదయం ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో తారకరామా స్టేడియం నుండి మహతి ఆడిటోరియం వరకు జరిగిన వాక్ థాన్ 2023 కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి వాక్ థాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత వ్యాయామాన్ని ప్రతిరోజు తమ నిత్యఅలవాటుగా మార్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యంగా ఉండగలమని అన్నారు. అలాగే యువత ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక దష్టి సారించి యోగ, మెడిటేషన్ వంటి కార్యక్రమాలను అలవర్చుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా ఆరోగ్య పరిరక్షణ సూత్రాలను సమాజానికి అందించి మంచి సాధనంగా వినియోగించాలని ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం సూచించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత వహించిన ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని మాట్లాడుతూ ఆటా ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రభుత్వాలకు అందిస్తున్న తోడ్పాటును వివరించారు. ఎలెక్ట్ ప్రెసిడెంట్, ఆటా వేడుకల చైర్ జయంత్ చల్లా మాట్లాడుతూ ఆటా చేపడుతున్నటువంటి సమాజ సేవాకార్యక్రమాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఆటా ట్రెజరర్ సతీష్‌రెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ పరమేష్ భీమ్‌రెడ్డి, ట్రస్టీ కాశీకొత్త, మీడియా కోఆర్డినేటర్ ఈశ్వర్ బండా, అనిల్‌కుమార్ బోయినపల్లి,ఎస్వీ యూనివర్సిటీ రూషా విభాగం అధికారి వంశీ, ఎస్వియు అధ్యాపకులు, పాల్గొన్నారు.

అర్హతే కొలమానంగా సంక్షేమం: పెద్దిరెడ్డి



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న మంత్రి

ప్రజాశక్తి-చౌడేపల్లి: అర్హతే కొలమానంగా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేకూరుస్తున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో రూ.13కోట్లతో నిర్మించిన వివిద ప్రభుత్వ నూతన కార్యాలయాలను ప్రారంభించారు. 30ఏళ్లుగా చవిచూడని అభివృద్ధిని పుంగనూరు నియోజకవర్గ ప్రజలు ఈ నాలుగేళ్లలో చూశారని ఆయన అన్నారు. మారు మూల ప్రాంతాలకు కూడా రోడ్డు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరికిదొన, గడ్డంవారిపల్లి, కోటూరు, వెంగళపల్లి, 29.ఎ చింతమాకులపల్లి, కొండయ్యగారిపల్లి, చారాల, దుర్గసముద్రము, దాదేపల్లి, ఎ.కొత్తకోటలలో ఆర్.ఓ.ప్లాంట్‌లను, కొండామర్రి, బిల్లేరు, దుర్గసముద్రములలో 3 విద్యుత్ సబ్‌స్టేషన్‌లను, వెంగళపల్లి, కాటీపేరి, లద్దిగం, 29-ఎ-చింతమాకులపల్లి లలో 4 రైతు భరోసా కేంద్రలను, కాటిపేరి, 29.ఎచింతమాకులపల్లి, చౌడేపల్లి, దుర్గసముద్రములలో 4 వైఎస్సార్ హెల్త్‌సెంటర్‌లను, గడ్డంవారిపల్లిలో రూ.17.5 లక్షలతో నిర్మించిన బి.యం.సి.యును, లద్దిగంలో రూ.16.00లక్షలతో డిజిటల్ లైబ్రరీను, పెద్ద ఎల్లకుంట్లలో రూ.43.80 లక్షలతో గ్రామ సచివాలయాలను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ కృష్ణారెడ్డి, డిపిఓ లక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీ కృష్ణ, ఎంపీపీ రామమూర్తి, జెడ్పీటిసి దామోదరరాజు, బోయకొండ గంగమ్మ పాలక మండలి చైర్మన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి'

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 28న కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కుల్లాయి మధు తెలిపారు. కార్మికులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రూ.26వేల కనీస వేతనం, కార్మికులను క్రమబద్ధీకరణ, స్వచ్ఛ భారత్ వేతన బకాయిల చెల్లింపు వంటి ప్రధాన డిమాండ్‌లతో కలెక్టరేట్‌ను ముట్టడించి నిరసన తెలపనున్నట్లు పేర్కొన్నారు.

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో

పిజి కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 28-12-2023 రోజున ఉదయం 10 గంటలకు ఎంఏ, ఎంఎస్సి కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్టు డైరెక్టరేట్ అఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రో.సువర్ణలత దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ పీజీ సెట్ - 2023 క్వాలిఫై అయ్యి ఇప్పటివరకు అడ్మిషన్ తీసుకొని వారు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్స్‌కి అర్హులు. అర్హులైన విద్యార్థినులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావల్సినిదిగ తెలిపారు. వివరాల కొరకు వెబ్‌సైట్‌ని సందర్శించగలరన్నారు.

నేడు 'డయల్ యువర్ కమిషనర్, స్పందన' రద్దు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందన కార్యక్రమాలను ఈ సోమవారం క్రిస్మస్ ప్రభుత్వ సెలవు దినం సందర్భంగా రద్దు చేయడం జరిగిందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తాం : బీఎస్‌పీ

మీడియాతో మాట్లాడుతున్న బిఎస్పీ నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రానున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్ని నియో జకవర్గాల నుంచి పోటీ చేస్తామని బీఎస్‌పీ రాయలసీమ కోఆర్డినేటర్, రిటైర్డ్ జడ్జి పెనుమూరు గుర్రప్ప, విజయకుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బడుగు బలహీన వర్గాలను బీఎస్‌పీ చైతన్యం కల్పింస్తోందన్నారు. వెనుకబడిన వర్గాలు రాజకీయంగా ఎదిగినప్పుడే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల సాకారమవుతుందన్నారు. చిత్తూరు జిల్లాలోని అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి అభ్యర్థులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో జిల్లా అధ్యక్షులు సురేంద్రబాబు, ఉపాధ్యక్షులు భాస్కర్, ఇన్‌ఛార్జ్ బాషుద, చిత్తూరు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ బ్రాహ్మణపల్లి లోకనాథం, అధ్యక్షులు ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకలు పంపిణీ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చి ఫాదర్‌లకు జిజేయం ట్రస్ట్ ఛైర్మన్ గురజాల జగన్‌మోహన్ క్రిస్మస్ కానుకలు అందజేశారు. ఆదివారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని బీటీ కాంపౌండ్ చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు హాజరైయ్యారు. మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, జిజేఎమ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా చర్చి ఫాదర్‌లకు కానుకలు అందిస్తున్నట్లు తెలిపారు. కుల మతాల కతీతంగా అందరి అభివృద్ధిని ఆకాంక్షించే చంద్రబాబు నాయుడుకి క్రిస్టియన్ల ఆశీస్సులు అందిం చాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ కార్యదర్శి కోదండ యాదవ్, కార్పొరేటర్ అశోక్, చిత్తూరు నగరంలోని చర్చి ఫాదర్‌లు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలోని క్రైస్తవులకు పలువురు ప్రముఖులు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటి సీఎం నారాయణస్వామి, మంత్రి కె.వి. ఉషశ్రీచరణ్, మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రి ఆర్.కె. రోజా, ఎంపీలు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎన్.రెడ్డప్ప, జెడ్పీ ఛైర్మ న్ గోవిందప్ప శ్రీని వాసులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఎస్. షన్మోహన్, జెసీ పి.శ్రీనివాసులు, డి ఆర్ఓ ఎన్.రాజశేఖర్ వేర్వేరుగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

తిరుమలలో వేడుకగా చక్రస్నానం

ప్రజాశక్తి- తిరుమల : తిరుమలలో వైకుంఠ ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చక్రస్నాన మహోత్సవాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించింది. తెల్లవారు జామున శ్రీవారి మూలవిరాట్టుకు ప్రాతకాల కైంకర్యాలు ముగిసిన అనంతరం గర్భాలయం నుండి శ్రీవారి సుదర్శన చక్రాన్ని అర్చకులు ఆలయం వెలుపలకు తీసుకొచ్చి పల్లకిలో మాడవీధిలో ఊరేగింపుగా పుష్కరిణికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా వారహస్వామి ఆలయ ప్రాంగణంలో సుదర్శన చక్రానికి సుగంధపరిమళ ద్రవ్యాలతో అర్చకులు అభిషేకాని నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణల నడుమ శుభముహుర్తంలో పుష్కరిణిలో చక్రాన్ని మూడుసార్లు ముంచడంతో ద్వాదశి చక్రస్నాన ఉత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో వందలాది భక్తులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు విడుదల

తిరుమల: తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ మార్చి నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300 టికెట్లు) డిసెంబర్ 25వ తేదీన ఉదయం 10గంటలకు విడుదల చేస్తామని వెల్లడించింది. అదేరోజు మధ్యాహ్నాం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో వసతి గదుల బుకింగ్ ప్రారంభం అవుతుందని తెలిపింది.భక్తులు టిటిడి వెబ్‌సైట్ నుండి బుక్ చేసుకోవాలని కోరుతుంది.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మనరెడ్డి జనసంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పలువురు నేతలతో కలిసి డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆదివారం ఆవిష్కరించారు. మహదేవ మంగళం గ్రామంలో మన రెడ్డి జనసంఘం సమావేశాన్ని సంఘ అధ్యక్షులు బలరామరెడ్డి(బాబు రెడ్డి) అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మునిరాజులురెడ్డి, ట్రెజరర్ జయరామిరెడ్డి, జాయింట్ కార్యదర్శి వెంకటేష్ రెడ్డి, సంఘం సభ్యులు ఎ.జి.వెంకటేష్‌రెడ్డి, మునిరత్నంరెడ్డి, దేవేంద్రరెడ్డి, జయచంద్రారెడ్డి, బానుప్రకాష్‌రెడ్డి, జయరామిరెడ్డి, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు నుంచి పోటీకి సిద్ధం: డీకే శ్రీనివాస్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తాను చిత్తూరు నుంచి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాని డీకే శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాజీ ఎంపీ, మాజీ టీటీడీ ఛైర్మన్‌గా తన తండ్రి ఆదికేశవుల నాయుడు, తల్లి సత్యప్రభ చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో చిత్తూరు ఎమ్మెల్యే స్థానం నుంచి పోటీ చేయడానికి సిద్ధమైనట్లు తెలిపారు. ఏ పార్టీ నుంచి పోటీ చేయాలన్న విషయాన్ని కుటుంబ సభ్యులతో చర్చించి త్వరలో వెల్లడిస్తానన్నారు.

క్రిస్మస్ సుఖసంతోషాలను నింపాలి:రోజా



చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి

ప్రజాశక్తి-నగరి: క్రిస్మస్ పండుగ సుఖసంతోషాలను నింపాలని మంత్రి ఆర్కేరోజా అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధి కీళపట్టులో కౌన్సిలర్ అణ్ణెమ్మ యాకోబ్ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. పేద మహిళలు 200మందికి చీరలను పంపిణీ చేశారు. పలువురికి క్రిస్మస్ విందును అందించారు. కార్యక్రమంలో నాయకులు యోవాన్, సలీం, దామునాయుడు, రాజముత్తు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వో ప్లాంట్‌కు భూమిపూజ

భూమిపూజ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నగరి: పట్టణ పరిధిలోని నేత్రదేవత దేశమ్మ దేవాలయంలో మంత్రి ఆర్కేరోజా చొరవతో జీర్ణోద్ధరణ పనులు సాగుతున్నాయి. ఇప్పటికే ఆలయ నిర్మాణం దాదాపు పూర్తయింది. ఆలయ అభివృద్ధిలో భాగంగా తుడా నిధులు రూ.7లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసే ఆర్వో ప్లాంటుకు ఆలయ కమిటీ ఛైర్మన్ వేణుబాబు ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ సీకే దయనిధి, నాయకులు దనపాల్‌రెడ్డి, వెంకటేశులు, శశికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు అవసరం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కాజూరు బాలాజి, చిత్తూరు పార్లమెంటు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కాజూరు రాజేష్ అన్నారు. ఆదివారం చిత్తూరు నగర శివారులో టీడీపీ, జనసేన సంయుక్తంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజనరసింహులు, డికె శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాజీ, రాజేష్ మాట్లాడుతూ 20 రోజులు పాటు జరగనున్న టోర్నమెంట్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిజేయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్‌మోహన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గురజాల సందీప్, మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి డికే బద్రి నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ఆయుర్వేద శిబిరానికి విశేష స్పందన

వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: నగరంలో శ్రీవారి ఆయుర్వేదిక్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ ఎదురుగా ఉన్న శ్రీవారి ఆయుర్వేదిక్ స్పెషాలిటీస్ ఆయుర్వేద నిలయంలో ముంబై, రాజస్థాన్ ఔషధాలయ సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో దాదాపు 200 మందికి వైద్య సేవలు అందించినట్ల నిర్వాహకులు ధనంజయరెడ్డి తెలిపారు. వీరికి తిరుపతి ఎస్వీ ఆయుర్వేదిక్ కళాశాల చాళక్య విభాగాధిపతి డాక్టర్ జగదీష్‌కుమార్ రెడ్డి, తిరుపతికి చెందిన ఆయుర్వేద చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జమున ఉచితంగా పలు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

డిగ్రీ ఫలితాల్లో 'మదర్ థెరిస్సా' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-గంగవరం: డిగ్రీ ఫలితాలలో మదర్ థెరిస్సా విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ మధుసూదన్ రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌వీయూ 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కళాశాల విద్యార్థులు బిబిఏ నందు జ్యోతి, ఆయేషా, జోష్ణ, నేత్రిక, ధరణి, హర్షియా తాజ్, కుసుమ, స్నేహ, దీపిక, రేష్మ, పావని, తన్మాయ, వెన్నెల, ఉత్తమ ఫలితాలు సాధించి యూనివర్సిటీ పరిధిలో టాపర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. విద్యార్థులను, కరస్పాండెంట్ రవీంద్రబాబు చైర్మెన్ సునీల్, అడ్వైజంట రాజేంద్రరెడ్డి అభినందించారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-కుప్పం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సాయి మాతా సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళకు విశేష స్పందన వచ్చినట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు జగదీష్ బాబు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మెన్ పవర్ సప్లై సంస్థ సహకారంతో జాబ్ మేళ నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నిరుద్యోగ యువత 150 మంది పాల్గొన్నట్లు తెలిపారు. అందులో 42 మంది ఉద్యోగాలు పొందినట్లు వివరించారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి: ఎమ్మెల్సీ శ్రీకాంత్

ప్రజాశక్తి-గుడుపల్లి: మాజీ సీఎం చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గంలో 28, 29, 30 తేదీల్లో పర్యటించనున్నట్లు ఎమ్మెల్సీ శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం గుడుపల్లిలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు పర్యటన రూట్ మ్యాప్‌ను వివరిస్తూ ముందస్తు ఏర్పాట్లపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబునాయుడు, ఆర్.చంద్రశేఖర్, హేమంబర్‌గౌడ్, మునిరాజు, సుబ్రమణి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: కుప్పంలో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద టిడిపి నేతలు, కార్యకర్తలతో పర్యటనపై సమీక్షించారు. కార్యక్రమంలో సీతాపతి, చలపతి, చిన్న కృష్ణ, రామ్మూర్తి, గంట్లప్ప గౌడ్, శ్రీనివాసులురెడ్డి, కృష్ణనాయక్, చంద్రశేఖర్, టీవీ రవి, సుబ్రి, నందా రెడ్డి, రామకృష్ణప్ప, బాలరాజు, విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

విద్యుత్తు షాక్ మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-కెవిబిపురం: కెవిబి పురం మండలం లోని ఓళ్లూరు గిరిజ న కాలనీ కి చెందిన సురేష్ పనికి వెళుతుండగా పాతపాలెం వ్యవ సాయ భూములలో విద్యుత్ షాక్ తో మర ణించాడని, అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని, ప్రమాదా నికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం సత్యవే డు నియో జకవర్గ ఇన్‌చార్జి దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. బాధితు లతో కలసి ఆదివారం కెవిబి పురం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఏఎస్‌ఐ లోకనాథంతో దాసరి జనార్ధన్ మాట్లాడుతూ నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధిత కుటుంబానికి పరిహారం వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు తమ పంట పొలాల వద్ద విద్యుత్తు తీగ లను వేయడమే నేరమని, ఒక గిరిజన యువకుడు మరణిస్తే ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా అడవి లో కి తీసుకెళ్లి అతని మృత దేహాన్ని పూడ్చి పెట్టడం దారుణం అన్నా రు. నాగరిక సమాజంలో బతుకుతున్నా ఇలాంటి అనాగరిక చర్యలకు పాల్పడడం దారుణ మన్నారు. గిరిజ నుడని నిర్లక్ష్యం చూపడం తగదన్నారు. ఈ సంఘ టనతో ఇద్దరు చిన్న ఆడపిల్లలు వున్న అతని భార్య, అతని తల్లి నిరాశ్ర యు లయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బాధిత గిరిజన కుటుంబానికి 5 ఎకరాల భూమి, 25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసులకు వినతిపత్రం అందించిన సిపిఎం నాయకులు దాసరి జనార్ధన్

సిఎంను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-నాయుడుపేట: క్రిస్మస్ సందర్భంగా నాయుడుపేట వైసిపి నాయకులు సిఎం జగన్‌మోహ న్‌రెడ్డి ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదివారం ఉద యం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద అతని తండ్రి, మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయుడుపేట వైసిపి పట్టణ అధ్యక్షులు, నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి వారికి, వారి కుటుంబానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు కాళహస్తి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు కళత్తూరు రామ్మోహన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, మరి కొందరు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పిడబ్ల్యుడి ఫెడరేషన్‌కు అండ: ముప్పాళ్ల

ప్రజాశక్తి - వెంకటగిరి: పిడబ్ల్యుడి ఫెడరేషన్‌కు తాము సహాయ సహ కారాలు అందించి అండ గా నిలుస్తామని వైసిపి రాష్ట్ర యూత్ సెక్రటరీ ముప్పాళ్ల సుబ్రహ్మణ్యం పేర్కొ న్నారు. స్థానిక వెంకట గిరిలో ప్రత్యేక ప్రతిభావంతుడైన మునగా పాటి మాధవ్ పిడబ్ల్యుడి ఫెడరేషన్ వెంకటగిరి మండల సెక్రటరీగా విశేషమైన సేవలు అందిం చినం దుకు ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాధవ్‌కు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో వైసిపి రాష్ట్ర యూత్ సెక్రటరీ ముప్పాళ్ల సుబ్రహ్మణ్యం పాల్గొని వారిని అభినందించి వారి ఫెడరేషన్‌కి ఎల్లవేళలా సేవా సహకారాలు అంది స్తామని వారి సమస్యలు పరిష్కరించడంలో తాను ముందు ఉంటా నని ప్రత్యేక ప్రతిభా వంతుల సమస్యల కోసం రాష్ట్ర నాయకులు జిల్లా అధి కారులతో తక్షణమే మాట్లాడి ప్రత్యేక ప్రతిభావంతుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులందరూ కలిసి ముప్పాళ్ల సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళిగౌడ్, నాయకులు రమేష్, రాజా, చలమయ్య, మురళి, మాధవి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పట్టణంలోని ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ జడ్పీ హైస్కూలులో 1985 -86 సంవత్సరం పదవ తరగతి చదివి న విద్యార్థిని విద్యార్థు లు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శ్రీనివాస బీఈడీ కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను నెమర వేసుకొని ఒకే వేదికపై అందరూ చేరారు. 36 సంవత్స రాల తరువాత ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలక రించు కుంటూ ఆనందం గా గడిపారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు బాలాజీ రావు, మధు, చంద్ర మౌళి, లక్ష్మీ, రేవతి, మురళి, ఎబ్బూరు మోహన్ నిర్వహించారు.

యువజన అధ్యక్షునిగా పృథ్వి కృష్ణ యాదవ్

ప్రజాశక్తి - ఓజిలి: మండల వైసిపి యువజన అధ్యక్షులుగా బట్టా పృథ్వి కృష్ణ యాదవ్‌ను నియమించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వివిధ మండలాలకు వైసిపి మండల యువజన అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. మండల యువజన అధ్యక్షులుగా బట్టా పృథ్వి కృష్ణ యాదవ్ ఎన్నిక కావడంతో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు బట్టా పృథ్వి కృష్ణ యాదవ్ , బట్టా అనిల్ కుమార్ యాదవ్ కు అభినందనలు తెలిపారు.

ఆర్కిటెక్ డిజైనర్ భార్య మృతికి నివాళులు

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి రూరల్ మండలం ఆర్కిటిక్ డిజైనర్ రాజేంద్ర భార్య శ్రీలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం గాంధీపురంలోని నివాసం వద్ద ఆమె భౌతిక కాయానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సతీమణి లక్ష్మీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలంటూ భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సర్పంచ్ మాన్నూరు లక్ష్మీ శివ, సెల్వం, మూలం బాబు ఉన్నారు.

రూ.1.20 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - క్యాంపస్ : తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా సప్తగిరికాలనీ పంచాయతీలోని అంబేద్కర్ కాలనీకి చెందిన చంద్రమౌళికి రూ.1.20 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందించారు. తుమ్మలగుంటలోని తుడా ఛైర్మన్ నివాసం వద్ద ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆపదలో ఆపద్బాంధవుడుగా నిలిచారని ఈ సందర్భంగా చెక్కును అందుకున్న మోహిత్ రెడ్డికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాణాంతకమైన అనారోగ్యం బాధిస్తుంటే.. మెరుగైన వైద్య సేవలకు అప్పు చేసి మరీ వైద్యం చేయించుకున్నట్లు బాధితుడు చంద్రమౌళి వాపోయారు. చేసిన అప్పు తీర్చేందుకు ఏమి చేయాలో ఆలోచించలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నానని, నేడు రూ.1.20 లక్షలు రావడం సంతోషంగా ఉందని చంద్రమౌళి పేర్కొన్నారు. బాధితుడి వెంట సప్తగిరి కాలనీ ఉపసర్పంచ్ అశోక్ రెడ్డి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఫల సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు రూరల్: గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సంపూర్ణ సహకారంతో గూడూరులోని జానకిరామ్ పేటలో క్రిస్మస్‌ను పురస్కరించుకొని నిరుపేదలైన 15 క్రిస్టియన్ కుటుంబాలకు 18 రకాల ఫల సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రేయ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బాబు ఆగస్టస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబు అగస్టస్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ఈ సంస్థ అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా 2 లక్షల రూపాయలను ప్రకటించారు. ఈకార్యక్రమంలో క్లబ్‌అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, గ్రానైట్ ప్రభాకర్, ఐటిఐ ప్రభాకర్, ధయాకర్(ఎక్సైజ్ డిపార్టుమెంట్), మల్లికార్జున(టీచర్), వాచ్ షాప్ రాము, కుమార నాయుడు పాల్గొన్నారు.

వస్తువుల కొనుగోలుపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-నాయుడుపేట: ప్రతి వస్తువు కొనుగోలుపై వినియోగదారులకు అవగాహన ఉండాలని ఐఆర్‌టిపిఎస్ జిల్లా కన్వీనర్, చెరు వుల పరిరక్షణ కమిటీ సభ్యులు తీగల భాస్కర్ అన్నారు. జాతీయ విని యోగ దారుల దినో త్సవం సంద ర్భంగా విని యోగ దారుల హక్కు ల పరిరక్షణ న్యాయ సభకు సంబంధిం చిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక చోట్ల వస్తువుల కొనుగోలులో వినియోగదారులు నష్టపోతున్నారని తెలిపారు. వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వస్తువులు నాణ్యత, తయారు తేదీ, ఐఎస్ఐ ఉందా? లేదా అని ఖచ్చితంగా చూసి వస్తువులు కొనుగోలు చేయవలసిన బాధ్యత వినియోగదారుడే తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల పరిరక్షణ న్యాయసభ ఉపాధ్యక్షులు యన్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి పులివర్తి నాని బాధ్యత : పులివర్తి సుధా రెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ : 2024 ఎన్నికల్లో టిడిపి అధి కారం లోకి రావడం ఖాయమని టిడిపి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి స్పష్టం చేశారు. 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' 'బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి పట్టణంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి సుధారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ప్రతి పంచాయతీ, గ్రామ సమస్యలకు పరిష్కారం

టిడిపి అధికారంలోకి రాగానే చంద్రగిరి నియో జకవర్గంలో ప్రతి పంచాయతీ, గ్రామాలలో సమ స్యలు తీరుతాయని పులివర్తి సుధారెడ్డి అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్ర మంలో వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు నోట్ చేసుకుం టున్నామన్నారు. ప్రతి వీధి, ప్రతి గ్రామంలో సమస్యలు వెల్లువెత్తు తున్నాయని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కా రానికి పులివర్తి నాని కృషి చేస్తారని ఆమె అన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి నాని బాధ్యత

చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపి గెలిచి దాదాపు 30ఏళ్లు అవుతుందని ఒక్క అవకాశం ఇస్తే పులివర్తి నాని అభివృద్ధికి అర్థం చెపుతానని ఆమె పేర్కొన్నారు. డ్రైనేజీ, కాలు వలు సమస్యలు, రోడ్లు సమస్యలు, తుపాన్ల కు కొట్టుకుపోయిన బ్రిడ్జిల నిర్మాణం, రైతాంగం సమస్యలు నియోజకవర్గాన్ని పట్టి పీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగున్న ఏళ్లుగా పరిస్థితులు మరింత దారుణంగా తయా రయ్యా యని దుయ్య బట్టారు. ఒక్క అవకాశం ఇస్తే ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తారని వివరించారు.

మినీ మేనిఫెస్టోకు అద్భుత ఆదరణ

మహానాడు వేదికగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు అద్భుతమైన ఆదరణ లభిస్తోందన్నారు. టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టో ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ.1.22 లక్షలు ఆర్థిక సాయం అందుతుందని ఆమె స్పష్టం చేశారు. అదనంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలుగుతుందని చెప్పారు. రాష్ట్ర సంపద పెంచాలన్న, పేదలకు పంచాలన్నా టిడిపి తోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు ,పాల్గొన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: ఇటీవల తుపాను కారణంగా దెబ్బతిన్న రోడ్డుకు సర్పంచుల ఆర్థిక సాయంతో మట్టితో గుంతలను పూడ్చి వేశారు. మండలంలోని ఆలత్తూరు రోడ్డు గతంలో తుపానుకు పూర్తిగా దెబ్బ తిన్నాయి. ఆ మార్గంలో ఆలతూరు పంచాయతీ, కండ్రిగ పంచాయతీ, పుత్తూరు పంచాయతీకి సంబంధించిన అనేక గ్రామ ప్రజలు, ద్విచక్ర వాహనాలు శ్రీకాళహస్తి నుండి పుత్తూరుకు బస్సులు కూడా వెళుతుంటాయి. ఈ మార్గంలో అనేక మంది విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలకు, కళా శాలలకు వెళ్లేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రభుత్వం స్పందించక పోవడంతో మూడు పంచాయతీల సర్పంచులు కలసి సొంత నిధులతో తిరుపతి జిల్లా వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ పాల్ జెసిపి సహాయంతో ఈ మార్గంలో గుంతలను మట్టితో పూడ్చి వేశారు. గుంతల పూడ్చివేతకు కృషి చేసిన మీడియా కన్వీనర్ ప్రసాద్ పాల్‌కు మూడు పంచాయతీల ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి కైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి ఈ రోడ్డు మరమ్మ తులు చేపట్టాలని కోరు తున్నారు. కోరుతున్నారు. ఈ రోడ్డు విష యమై పలుమార్లు అనేక పత్రికలలో కథనాలు వచ్చినా పట్టించుకునే నాథుడే లేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో ఈ రోడ్డుపై ప్రయాణిం చాలంటే అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందని వెంటనే మరమ్మ తులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

స్పార్క్ ఆఫ్ ది ఇయర్ గా 'గుల్సమర్'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని ఎల్‌ఐసి మార్గంలోని ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్పార్క్ 2023 పోటీలు ఘనంగా నిర్వహించినట్లు ఎమరాల్డ్స్ కళా శాల ఉప సంచాలకులు మునిరత్నం తెలి పారు. స్పార్క్ ఆఫ్ ది ఇయర్ కార్యక్ర మానికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమరాల్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు, గిరిధర్ విశ్వనాథ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల్లో ఆంగ్లభాషపై ప్రావీణ్యం పెంపొం దించడానికి వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. విద్యార్థులు వారి లక్ష్యాలను చేరుకోవడంలో ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని, తద్వారా వారి లక్ష్యసాధన సులభం అవుతుందన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ నేడు చాలా అవసరమని, విద్యార్థులు తదనుగుణంగా విద్యాభ్యాసనలో ప్రణాళికలు వేసుకో వాలన్నారు. ప్రజెంటేషన్, గ్రూప్ డిస్కషన్, ఎక్స్ టెంపర్ తదితర విభాగాలలో పోటీలు నిర్వ హించామన్నారు. ఈ పోటీలలో గుల్సమర్ స్పార్క్ ఆఫ్ ది ఇయర్ గా నిలిచి ఐదువేల రూపాయల ప్రోత్సాహక నగదును అందు కున్నారన్నారు. ద్వితీయ స్థానంలో నదియా నిలచి 3 వేలు, తృతీయ స్థానంలో సాహద్ అలీ 2 వేల రూపాయల నగదు బహుమతి గెలుచుకున్నారన్నారు. న్యాయ నిర్ణేతలుగా జాషు వా, భాను కిరణ్, పాల్ సుధాకర్ వ్యవహ రించారన్నారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్, శ్రీనివాసులు, పార్థసారథి, నాథముని, ప్రిన్సిపాల్ మదనమోహన్, గ్రేస్ వినీల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

బాలోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న తులసినాథం

ప్రజాశక్తి-గంగవరం: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు అన్నారు. ఆదివారం గంగవరం, పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు వివిధ పోటీల్లో పాల్గొన్నప్పుడే పోటీ తత్వం పెరిగి జీవితంలో ఉన్నతంగా రాణిస్తారన్నారు. బాలోత్సవ కమిటీ కార్యదర్శి యుగంధర్ బాబు మాట్లాడుతూ పలమనేరు చరిత్రలో మొదటిసారి 1200మంది పిల్లలతో నాలుగు విభాగాలుగా 12 రకాల పోటీలు నిర్వహించామన్నారు. 200 మందికి జ్ఞానిపికలు, ప్రశంసాపత్రాలు, పుస్తక బహుమతులు అందించారు. కార్యక్రమంలో పిల్లలు తయారు చేసిన నమూనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. జాయినింగ్ ది డాటా సంస్థ అధినేత ధనంజయ, శ్రీపురం శీతారామయ్య, నీరేంద్ర, సుదర్శణాచారి, పుష్ప, వాణి, దీప, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో విశేష పూజలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని టీ గడ్డూరు గ్రామంలో సల్లాపురమ్మ ఆలయంలో అన్నపూర్ణ అనాధాశ్రమం ట్రస్ట్, అమ్మవారి సేవాకర్త విజయమ్మ, ముని వెంకటప్ప ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం రాత్రి విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి అభిషేకంపుష్ప అలంకరణ చేసి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

విశేష పూజలతో అమ్మవారు

జనరంజక పాలన అందిస్తున్నాం: మంత్రి

భూమి పూజ చేస్తున్న మంత్రి

ప్రజాశక్తి-నగరి: ప్రభుత్వం జనరంజక పాలనను అందిస్తోందని మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. ఆదివారం నగరి మున్సిపల్ పరిధిలోని 6, 16, 26, 27వ వార్డులలో రూ.కోటి వ్యయంతో నిర్మించే సిమెంటు రోడ్డు, డ్రైనేజీ పనులకు ఆమె భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, కౌన్సిలర్లు ఇంద్రయ్య, బీడీ భాస్కర్, దయానిధి, అమర్, సాయిసంధ్యారాణి, గంగాధరం, మురుగ, బిలాల్, మోహన్‌రాజ్, నాయకులు ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చకుంటే సమ్మె బాట : ఏఐటీయూసి

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సమ్మె బాట తప్పదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోదండయ్య, పట్టణ నాయకులు బాషా హెచ్చరించారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కాగా ప్రభుత్వ ఇచ్చిన హామీలు నెరవేర్చి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి, శేఖర్, సతీష్, ఏసుపాదం, నాగరాజు, రాము ఎల్లమ్మ, పార్వతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ యూత్ ప్రసిడెంట్‌గా యశ్వంత్‌రెడ్డి

ప్రజాశక్తి-రామకుప్పం: మండల వైసీపీ యూత్ ప్రెసిడెంట్‌గా యశ్వంత్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు కేఆర్‌జె.భరత్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ అధిష్టానం తనపై నమ్మకంతో ఇచ్చిన యూత్ ప్రెసిడెంట్ పదవికి న్యాయం చేస్తానని అన్నారు. పదవి రావడానికి సహకరించిన పలువురికి శుభాకాంక్షలు తెలిపారు.

వైకుంఠ ద్వాదశి ఏర్పాట్ల పర్యవేక్షణ

ప్రజాశక్తి - క్యాంపస్ : తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని వైకుంఠ ద్వాదశి పర్వదినాన భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి భక్తులు తరలి వచ్చారు. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు నిరంతరాయంగా తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచారు. పోలీసులు వాహన పార్కింగ్ ఏర్పాట్లను దగ్గరుండి పర్య వేక్షించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

చక్రస్నానం

వైకుంఠ ద్వాదశి పర్వదినాన తుమ్మలగుంట ఆలయం ఎదుట ఉన్న కోనేరులో సుదర్శన చక్రత్తాళ్వార్‌కు శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. అంతకుముందు అర్చకులు వేడుకగా తిరుమంజనం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన భక్తులకు దర్శనభాగ్యం కల్పించిన క్రమంలో సకల దోష నివృత్తికై చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ ప్రధాన అర్చకులు అనంతాచార్యులు పేర్కొన్నారు.

చంద్రన్నతోనే మహిళా సాధికారత: టిడిపి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : చంద్రబాబుతోనే మహిళా సాధికారత సాధ్యపడుతుందని టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాధ్యుడు నెమళ్ళూరు బుజ్జి అన్నారు. 'బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం యాభై రెండవ బూత్ పరిధిలోని కుటుంబాలను కలిసి, రాబోయే ఎన్నికలలో టిడిపి విజయం సాధించి అధికారం చేపట్టిన తరువాత అమలు చేయబోయే సంక్షేమ – అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్వయం ఉపాధి రంగానికి ఆర్థిక తోడ్పాటు అందించకుండా, సమాజ అభివృద్ధిలో సగ భాగాన్ని పంచుకునే మహిళా శక్తిని నిర్వీర్యం చేసి కోట్లాది కుటుంబాల వెన్ను విరిచాడని బుజ్జి మండిపడ్డారు. మహిళా శక్తికి పునరుజ్జీవం పోసేది చంద్రబాబు నాయుడని కితాబిచ్చారు.

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE,CHITTOOR
O.S.No. 949 of 2022
Between
A.Suseelamma ...Plaintiff
And
B.Kamala and others ... Defendant
NOTICE TO DEFENDANTS NO.2,3 AND 5
To
D2. B.Vaidehi, W/o not known, D/o Late B.Damodhara Naidu,
D3. B.Jayasree, W/o Ayyappa, D/o Late B.Damodhara Naidu
D5. B.Anandhamma, W/o Late B.Chinnaswamy Naidu
All are residing at Ramakrishnapuram Village, Kothapalli Mitta Post, S.R.Puram Mandal,Chittoor District
Madam, It is hereby brough to your notice that the above named plaintiff filed a above suit O.S.No.949 of 2022 for your appearance on 10-01-2024, so that you are hereby orderd to appear before the cout on 10-01-2024 at about 10-30 A.M either in person or through peleader and answer the said suit, failing which the matter will heard and determined in your absence.
(B.O)
Sd/-C.K.RAGHU
Advocate for Plaintiff

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: CHITTOOR
E.A.No. 52 of 2022
OEP No. 20 OF 2020
OS No. 480 of 2019
Between
J.S.Chandramouly(died) by LR's ...Decree Holder
And
V.Chitti ... Judgement Debtor
NOTICE TO THE RESPONDENT/ JUDGEMENT DEBTOR
To
V.Chitti, W/o K.Venkatesulu, residing at D.No.24/102,Lakshmi Nagar Colony, Chittoor Town and District, A.P
Sir,
Please take notice that the above petition in E.A.No.52 of 2022 in EP No.20 of 2020 filed by the petitioners/D.Hr and the same is posted to **05-02-2024** for your notice. Please be present on the said date before the said court on **05-02-2024** at 10-30 A.M either in person or through an Advocate and to raise your objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing Date: **05-02-2024**
Sd/-V.LOKANADHA REDDY
Advocate for the Plaintiff

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE : CHITTOOR
O.S.No. 1255 of 2022
Between:
E.Prameela ... Plaintiff
And:
M.C.Praveen ...Defendant
NOTICE TO DEFENDANT
M.C.Praveen,
S/o Late M.Chandra Sekhar Chetty
Old D.No.33-1,New D.No.2-3, Bazar Street, Penumur Town & Chittoor District
Sir, Please take notice in the above matter stand posted to **29-12-2023** at about **10-30 AM** for your appearance, filing Vakalath and objections if any. Inspite of the notice if you fail to appear and file your objections, either in person or through pleader, the matter will be heard and decided on the available records.
Sd/-D.AMARENDRA BABU,
Advocate for Plaintiff
Cell: 63007 53541
Place: Chittoor, Date : 24-12-2023